క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య అధ్యక్షతన నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. అన్నిశాఖల అధికారులు ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యులు సమావేశానికి విధిగా హాజరుకావాలని కోరారు.

నిందితులను శిక్షించాలి

చింతపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలులో దళితుడిని విచక్షణారహితంగా కొట్టి మూత్రం పోసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మాసని పెద్దయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒంగోలు ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు. మణిపూర్‌లో గిరిజన తెగ మహిళలపై జరిగిన ఘటన మరువక ముందే ఒంగోలులో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ : మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పూర్ణచందర్ శనివారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దవూర : మండలంలోని కుంకుడుచెట్టు తండాకు చెందిన నిరుపేద గిరిజన విద్యార్థి రమావత్ లాలుప్రసాద్ జేఈఈ మెయిన్స్‌లో జెఈఈ అడ్వాన్స్ 97వ ర్యాంక్ సాధించాడు. ఉత్తరప్రదేశ్‌లోని రూర్కెలాలో డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికంతో ఉన్నత చదువులకు ఇబ్బందులు పడుతున్న లాలుప్రసాద్ దేవరకొండకి చెందిన డాక్టర్ శంకర్ నాయక్ శనివారం రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా లాలుప్రసాద్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డాక్టర్ శంకర్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

చింతపల్లి : ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ఏబీవీపీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్ కోరారు. శనివారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, రామకృష్ణ, అనీల్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మురళియాదవ్‌కు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన చిలుకల మురళియాదవ్‌ను శనివారం స్థానిక హౌసింగ్‌బోర్డులో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో యాదవ సంఘం నాయకులు మురళియాదవ్, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, జ్వాల వెంకటేశ్వర్లు, అబ్బులు, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు రాయంచు నర్సింహ్మ తదితరులున్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా నుంచి నల్లగొండ రోడ్డులో గొరికుంట తండా కమాన్ వరకు సుమారు రూ.3.50కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. స్థానిక కొండమల్లేపల్లి మండలం చౌరస్తా కావడంతో హైదరాబాద్–నాగార్జునసాగర్ జాతీయ రహదారి, కోదాడ – జడ్చర్ల జాతీయ రోడ్డు విస్తరణతో మెరుగుపడ్డాయి. ఇప్పుడు మహబూబ్‌నగర్–నల్లగొండ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ముందుగా కొండమల్లేపల్లి చౌరస్తా నుంచి గొరికుంటతండా కమాన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ రోడ్డు కూడా పూర్తయినట్లయితే కొండమల్లేపల్లి నాలుగు కూడలి మధ్య ఉండడం. విశాలమైన రోడ్లతో పట్టణ కేంద్రం అందంగా కనిపించనుంది.

ఉద్యోగ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : ఈ నెల 25న నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగ సదస్సు ప్రచార కరపత్రాన్ని శనివారం టీఎన్‌జీఓస్ పట్టణ అధ్యక్షులు సైదులు గంగపుత్ర ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులు ఎంతో ఎదురు చూస్తున్న నూతన వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ వెంటనే పే రివిజన్ కమిటీని ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు నారాయణస్వామి, మధుసూదనాచారి, సోమ్లానాయక్‌స్వప్న, పూజిత, వాసుదేవారెడ్డి, సైదానాయక్, రజిత పాల్గొన్నారు.

ప్రయాణించేదెలా?


కంకర తేలి అధ్వానంగా ఉన్న యల్లాపురం తండా -చక్కోలంతండా రోడ్డు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని యల్లాపురం తండా– చెక్కోలంతండా రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చింతలపాలెం, సఫావత్‌తండా, నాయకునితండా, తిమ్మయ్యపాలెం, బట్టువెంకన్నబావితండా, గోడుమడక, జాల్‌తండా, మూలతండా, చెంచోనితండా, నెల్లికల్లు, ఎర్రచెరువుతండా గ్రామాలు గతంలో పెద్దవూర మండలంలో ఉండేవి. దీంతో ఈ గ్రామాల ప్రజలు ఇటువైపు ఎక్కువగా వచ్చేవారు కాదు. నూతన మండలాల ఏర్పాటులో ఈ గ్రామాలను తిరుమలగిరి మండలంలో కలిపారు. దీంతో ఏదైన పని ఉంటే మండల కేంద్రానికి రావాలంటే ఈ దారి నుంచే రావాల్సి ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మురుగులో అంగన్‌వాడీ



అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ నిల్వ ఉన్న మురుగు

కొండమల్లేపల్లి : పై ఫొటోలో అంగన్‌వాడీ కేంద్రం చుట్టు పచ్చని గడ్డి పరుచుకున్నట్లు కనిపిస్తున్న ఈ దృశ్యం కొండమల్లేపల్లి మండలంలోని గొరికుంటతండాలోని అంగన్‌వాడీ కేంద్రం ఎదుటది. మురుగు నీరు పేరుకుపోవడంతో ఏర్పడ్డ ఈ పచ్చదనంతో దోమలు.. దుర్వాసనతో అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు, బాలబాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు, దుర్వాసనతో తలుపులు మూసుకొని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంగన్‌వాడీ టీచర్ ఎస్‌కె. భాను పేర్కొంది. అంగన్ కేంద్రంలోకి వెళ్లలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పేరుకుపోయిన మురుగును తొలగించాలని తండా వాసులు కోరుతున్నారు.

ఫైర్ స్టేషన్ ఆఫీసర్‌గా యాదగిరి



మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ (ఎస్ఎఫ్ఓ) గా ఎస్.యాదగిరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల కిందట ఇక్కడ పని చేస్తున్న రాజు ఉద్యోన్నతిపై షాద్‌నగర్ ఏడీఎఫ్‌గా వెళ్లాడు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న మిర్యాలగూడకు నల్లగొండ ఫైర్ స్టేషన్‌లో లీడింగ్ ఫైర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. యాదగిరి ప్రమోషన్‌పై స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా వచ్చారు. నూతనంగా భాధ్యతలు తీసుకున్న యాదగిరికి ఫైర్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం మండలంలోని బీఎల్‌ఓలకు స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు గొడుగు శ్రీనివాస్, చాట్ల ఇద్దయ్య, రాజయ్య బీఎల్‌ఓలకు వివరించారు.

భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిండి మండలం తవక్లాపూర్‌లో కెనాల్ కింద ముంపునకు గురైన 21మంది భూ నిర్వాసితులకు రూ.80లక్షల చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. ప్రాజెక్టుల పరిధిలో ముంపునకు గురవుతున్న కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, జంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరిక


గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రరావు సమక్షంలో బీఆర్‌టీయూ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్, జిల్లా అధ్యక్షుడు వాజిద్‌లతోపాటు మరో 45మంది ఆటో కార్మికులు, బీఆర్‌ఎస్‌కేయూ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్నివర్గాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో మైనార్టీలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం రాయితీలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడిందన్నారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సాహేల్, ఇమ్రాన్, నాగేందర్, భాషా తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మిర్యాలగూడ అర్బన్ : కార్మికుల కాళ్లు కడిగి నిరసన వ్యక్తం చేస్తున్న ఆప్ నాయకులు


పెద్దవూరలో చెవులో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

మిర్యాలగూడ అర్బన్ : కొద్ది రోజులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు కార్మికుల కాళ్లను కడిగి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండీ కుతుబుద్దీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కీర్తి అశోక్, సైదులు, మస్తాన్, వరప్రసాద్, నాగేందర్, శ్రీరాములు, జహీరుద్దీన్ తదితరులున్నారు.

చెవులో పూలతో పంచాయతీ కార్మికుల నిరసన

పెద్దవూర : తెలంగాణలో కంటే పక్క రాష్ట్రాల్లోనే కార్మికులకు వేతనాలు తక్కువగా ఉన్నాయని మంత్రులు చెప్పడంతో మంత్రుల వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మండలంలోని పంచాయతీ కార్మికులు చేవులో పూలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మంగారెడ్డి, ప్రభాకర్, సంఘం నాయకులు కృష్ణ, శ్రీను, లాలు, వెంకటయ్య, యాదమ్మ, సైదమ్మ, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల రాస్తారోకో

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు స్థానిక సర్పంచ్ మర్రెడ్డి, జెడ్పీటీసీ సేవ్యానాయక్, గ్రామ ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు సంపూర్ణ మద్దతును ప్రకటించి కార్మికుల సమ్మె రాస్తా రోకోలో పాల్గొన్న అనంతరం కార్మికులకు కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొర్ర సక్రునాయక్, ఉపాధ్యక్షురాలు సుశీల, ప్రధాన కార్యదర్శి కన్వర్‌లాల్, బంగరమ్మ, సైదయ్య, పున్నయ్య, భగవాన్, మహేష్, సురేష్, వేణు, ఆంజనేయులు, మంగమ్మ, వెంకమ్మ, విజయ, సైదయ్య, సైదయ్య, మధు, నాగరాజు, రాజశేఖర్, రంగ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు చేపడుతున్న సమ్మె శనివారం 17వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకుడు యజ్ఞనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోట్ల సతీష్, అందుగుల ప్రవీణ్, లక్ష్మణ్, వెంకటయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, శ్రీకాంత్, యాదయ్య, శ్యామల, బాదార్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చలమల్ల తేజ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఎలిజాల రమేష్, మారోజు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం

అడవిదేవులపల్లి : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు, మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునీల్ మాదిగ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాదిగల విశ్వరూప మహాసభ, నాయకులు సందీప్, వెంకటేశ్వర్‌రావు, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

దాశరథి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు ఆదర్శం


హాలియాలో దాశరథి కృష్ణమాచార్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హాలియా : మహాకవి దాశరథి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నెమలి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. పీఆర్‌టీయూ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కవి దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్య చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు దాసా శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, పేరూర్ మాజీ సర్పంచ్ దేపావత్ బాలునాయక్, హజారిగూడెం ఉప సర్పంచ్ షేక్ జబీన్ జలీల్ పాషా, నాయకులు మక్బూల్, ఇండ్ల అంజిబాబు, చిట్టిపోలు సురేందర్, బీమా, రమావత్ నాగేందర్, అమర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి


గోపయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పోలెగోని గోపయ్య 13వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఐదు సార్లు సర్పంచ్‌గా ఎన్నికై ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. తుది శ్వాస వరకు ఎర్రజెండా ఆధ్వర్యంలోనే అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గోపయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు వెంకటేశ్వర్లు, జగదీశ్‌చంద్ర, రవినాయక్, గౌతంరెడ్డి, మంగారెడ్డి, పాండు, లక్ష్మీనారయణ, వెంకట్‌రెడ్డి, శ్రీను, బాబునాయక్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన దేశానికే సిగ్గుచేటు


హాలియాలో నిరసన తెలుపుతున్న గిరిజన సంఘం నాయకులు

హాలియా : మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచారం, హత్య దేశానికే సిగ్గుచేటని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం హాలియా పట్టణంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఆ సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి శాంతి నెలకొల్పేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, గణేష్‌నాయక్, అశోక్, వంశీ, రంగా భగవాన్ తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : మణిపూర్‌లో ముగ్గురు కూకి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం జరిపిన ఘటనకు సంబంధించి దేశ ప్రధాని నరేంద్ర మోదీ, హోం శాఖ బాధ్యత వహించాలని ఏఐఎస్ఎస్ అధ్యక్షుడు రమావత్ సేవానాయక్ శనివారం ఒక ప్రకనటలో డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మణిపూర్‌లో గిరిజన ఆదివాసి మహిళలపై అసభ్యకరంగా ప్రపంచం సిగ్గుపడేలా చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారూఖ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గిరిజన మహిళలను సామూహికంగా అత్యాచారం చేసి హత్య చేయడం దురదృష్టకరమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వివిధ సంఘాల నాయకులు వజ్జగిరి అంజయ్య, నీలకంఠంనాయక్, సురేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

దేవరకొండ : మణిపూర్‌లో గిరిజన తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన నిందితులను ఉరితీయాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏకుల సురేష్, సైదులు, కంబాలపల్లి వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, భాస్కరాచారి, నాగయ్య, రాములు, అబ్దుల్ కలాం ఉన్నారు.

చింతపల్లి : మణిపూర్ అల్లర్ల సూత్రదారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ షంషాద్దీన్ ఒక ప్రకటనలో కోరారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హతమార్చడం దారుణమన్నారు. ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు


గ్రామ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

వేములపల్లి : ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీపీఓ ప్రతాప్‌నాయక్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామపంచాయతీ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు 9అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామానికి చెందిన అనంతచారి ఫిర్యాదు చేయగా శనివారం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన అనంతరం స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోన 12 రైస్ మిల్లుల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదు రావడంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లుల్లో చేపడుతున్న నిర్మాణాలకు అనుమతి తీసుకోని నిర్మించుకోవాలన్నారు. రికార్డులు ఉన్నతాధికారుల సమక్షంలో పరిశీలించి అక్రమాలకు పాల్పడినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ పద్మసుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దివ్య పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు

మిర్యాలగూడ : దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.హరీఫ్ తెలిపారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్, నాయకుల ఇంద్ర, ధనావత్ శివ నాయక్, రాము, నితిన్,నాయక్, పవన్, సుభాష్, అజామ్, శివదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన బొంగరాల పెద అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం గ్రామంలో నిర్వహించిన ఆయన దశదిన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ పాల్గొని అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మెండె సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు చెన్ను వెంకట్‌రెడ్డి, నాయకులు బొంగరాల వెంకటేశ్, పరమేష్, ఎల్లయ్య, రాము, విజయ్, పరమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండంలోని డోంక తండా గ్రామానికి చెందిన ధనావత్ రూప్ల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శనివారం గ్రామస్తులతో సమాచారం తెలుసుకున్న నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి డొంక తండాలో మృతుడు రూప్ల ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్ కుమార్, రాయనబోయిన వెంకటేశ్వర్లు, రేణుక, పడిశల మంగమ్మ, సేవా నాయక్, నాగేశ్వర్ రావు, మాన్యా నాయక్, బాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలి

మిర్యాలగూడ : మండలంలోని ప్రతి గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటు, హరిత హారం కింద మొక్కలను నాటడం వంటి విషయాలపై ఉపాధి హామీ సిబ్బందికి శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూకల సరళ హన్మంతరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేసిన ధాన్యం ఎంత, సమభావన సంఘాలు ఎన్ని వాటికి ఎన్ని నిధులు విడుదల చేశారు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, పీఆర్ ఏఈఈ సీహెచ్.ఆది నారాయణ, ఎంపీఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఏపీఓ కళావతి, టీఏలు సౌజన్య, రాజేశ్వరి, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ నూకల సరళ

మున్సిపాలిటీ ఎదుట కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు డీఈ పట్టించుకోవడం లేదంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులు నిలిచిన పనుల ఫొటోలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. హనుమాన్ పేట నుంచి ఆర్‌అండ్‌బీ అతిథి గృహం మీదుగా వెళ్లే ప్రధాన డ్రైయినేజీపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నిలిచి మూడు నెలలు అవుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌ను మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కలిసి మొక్క అందజేశారు. అలాగే నిలిచిన బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరుతూ కమిషనర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈవిషయంపై డీఈకి అనే సార్లు చెప్పినప్పటికీ ఏమీ పట్టించుకోకుండా అధికార పార్టీ చెప్పినట్లు నడుస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ ఆరోపణలపై డీఈ సమాధానం చెబుతున్న సమయంలో ఇతరుల జోక్యంతో మున్సిపల్ డీఈ – కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీలేదని, ఈ విషయంపై స్థానిక కాన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినట్లు డీఈ సమాధానం చెబుతండగా ఆ ఛాంబర్స్ నుంచి బయటకు పెద్దగా సౌండ్ రావడంతో బయటి ఉన్న వ్యక్తులు అటు వైపు చూస్తూ ఉండిపోయారు. వినతిపత్రం అందజేసి వారిలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు శేఖర్‌రెడ్డి, రుణాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రామకృష్ణ, రవినాయక్, చంద్రకళశ్రీనివాస్, క్రికెట్ జానీ, నాగలక్ష్మి, వేణుగోపాల్‌రెడ్డి, బాలు, జలెందర్‌రెడ్డి, సిద్దునాయక్, ఇంద్రకుమార్, మస్తాన్, అబ్దుల్లా, ఇమ్రాన్, రాజా పాల్గొన్నారు.